**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**Telangana State Committee**
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com

తేది: 10.07.2021

# సహకారరంగాన్ని రాష్ట్రాల పరిధిలోనే ఉంచాలి

రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న సహకారరంగాన్ని కేంద్ర ప్రభుత్వం తన చేతిలోకి తీసుకుని ఆ రంగాన్ని పూర్తిగా నీరుగారుస్తోంది. సహకారరంగ బ్యాంకులు, సంస్థల్లో ఉన్న లక్షల కోట్ల రూపాయల మూలధనం, డిపాజిట్లు, లాభాలపై పెత్తనం చేయాలనే ప్రయత్నంలో భాగమే ఇది. రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌కు విరుద్ధమైన ఈ కుటిల ప్రయత్నాన్ని తక్షణమే ఉపసంహరించుకుని సహకార రంగాన్ని రాష్ట్రాల పరిధిలోనే ఉండే విధంగా చూడాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

సోవియట్ స్ఫూర్తితో మనదేశ అభివృద్ధి కోసం గ్రామం నుండి రాష్ట్ర స్థాయి వరకు సహకార వ్యవస్థలు ఏర్పడ్డాయి. సహకార బ్యాంకులతో పాటు, వృత్తిదారులు, పీఏసీఎస్ కార్మికులు, ఉద్యోగులు, భవన నిర్మాణ కార్మికులు, వినియోగదారులు, మహిళలు తధితర అన్ని వర్గాల ప్రజలు సహకార రంగంలోకి తేబడ్డాయి. ఈ సహకార సంస్థలను సమర్ధంగా నడపడానికి నాబార్డు, రిజర్వ్‌బ్యాంకులు కృషి చేసాయి. సహకార రంగంలోని సంస్థలను కంపెనీ యాక్ట్‌లోకి తెచ్చి ఈ రంగాన్ని బలహీనపర్చడం వల్ల అమూల్, సంగం డైరీ లాంటి అనేక సహకార సంస్థలు కంపెనీయాక్ట్ క్రిందకు వెళ్ళాయి. వ్యవసాయరంగంలోని సహకార వ్యవస్థలకు పోటీగా ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీల ఏర్పాటును ప్రోత్సహించి సహకారరంగాన్ని కేంద్రం బలహీనపర్చింది. ఉమ్మడి జాబితాలోని వ్యవసాయరంగాన్ని ఏకపక్షంగా మూడు నల్లచట్టాలు తెచ్చి కార్పోరేట్లకు ప్రయోజనం చేకూర్చాలని చూస్తున్నది. రైతుసంఘాలు ఢిల్లీతో పాటు, దేశవ్యాపితంగా గత 200 రోజుల నుండి ఆందోళనలు చేస్తున్నా కేంద్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికే జీఎస్‌టీ, ఒకే రేషన్–ఒకేదేశం–ఒకేపన్ను, ఎన్‌ఆర్‌సీ, ఒకే విద్య, నీట్ పరీక్షలకు తోడు సహకారరంగాన్ని కూడా తన చేతుల్లోకి తీసుకోవడానికి చేసే కేంద్ర కుటిల ప్రయత్నాన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. ఏకపక్షంగా కేంద్రం సహకారరంగం అనే ఒక కొత్త మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని ఉల్లంఘించడాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నది. తక్షణం దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
**రాష్ట్ర కార్యదర్శి**